## లక్ష్మీనృసింహ్మా స్వామిని దర్శించుకున్న మాజీ కలెక్టర్ ఎంవిరెడ్డి

**కీసర, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మండలంలోని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామిని మేడ్చల్ జిల్లా మాజీ కలెక్టర్ ఎంవిరెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా ఆశీర్వచనం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లారపు శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీ నృసింహ్మా స్వామికి పూజలు చేసి మాజీ కలెక్టర్ ఎం విరెడ్డి

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## శ్రీనివాస్‌కు ఉత్తమ భారత్ పురస్కార్

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సంస్థ నిర్వహించిన ఉత్తమ భారత్ పురస్కార్ 2023లో డాక్టర్ నాయనంపల్లి శ్రీనివాస్‌కు ఎమర్జింగ్ కేటగరీలో ఉత్తమ భారత్ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమం జైపూర్‌లోని రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఈ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే రామ్ సహాయ్ వర్మ, మెంబర్ మినిస్ట్రీ టెలికమ్యూనికేషన్స్ ఆఫ్ ఇండియా డాక్టర్ సంకేత్ ఖర్పుడే, ప్రతాప్ యూనివర్సిటి ఆఫ్ రాజస్థాన్ వైస్ చాన్సిలర్ డాక్టర్ అభయ్ కుమార్ తదితరులు పాల్గొని ఈ ఆవార్డును ప్రధానం చేసారు.



ఉత్తమ భారత్ పురస్కార్ అందుకుంటున్న డాక్టర్ నాయనంపల్లి శ్రీనివాస్



తెలంగాణ భవన్‌లో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

## చేవెళ్ల పార్లమెంట్ సీటును బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలి

**-చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా రంజీత్‌రెడ్డిని ప్రకటించిన అధిష్టానం : మాజీ మంత్రి తారకరామారావు**

**చేవెళ్ళ, డిసెంబర్ 25, ప్రభాతవార్త** రానున్న పార్లమెంట్ సీటును బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని, చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా రంజీత్‌రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సూచించారు. సోమవారం నగరంలోని తెలంగాణ భవన్‌లో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మాట్లాడుతూ చేవెళ్ల ఎంపి అభ్యర్థిగా మళ్లీ రంజీత్‌రెడ్డిని ప్రకటిస్తున్నామని, రంజీత్‌రెడ్డిని గెలిపించే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఏమ్మెల్యే సబితారెడ్డి, మాజీ మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపి రంజీత్‌రెడ్డి, ఏమ్మెల్యేలు కాలే యాదయ్య, గాంధీ, ప్రకాష్‌గౌడ్, మాజీ ఏమ్మెల్యే అనంద్, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

### ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

**ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**



కుమ్మెరలో అయ్యప్ప మహపడి పడిలో స్వామికి పాలభిషేకం చేస్తున్న ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే సరిత ప్రతాపరెడ్డి దంపతులు

**చేవెళ్ళ, డిసెంబర్ 25, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు దైవచింతన అలర్చుకోవాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి దంపతులు అయ్యప్ప మహపడి పూజ నిర్వహించారు. కుమ్మెరలో అయ్యప్ప మహపడి పూజ అయ్యప్ప నామస్వరంతో ఘనంగా జరిగింది. దేవుని నామస్మరణలోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుని ద్యానంతో మనిషి ప్రతాంతత ఎపోందుతారన్నారు. పంచనామ స్మరణంతో ఏర్పాటు చేయడం అందరిని అకర్షించారు. చేవెళ్ల మండలంలోని స్వాములు ప్రతి ఒక్కరు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎసిసి ప్రశాంత్‌రెడ్డి, సిఐ లక్ష్మారెడ్డి, మాజీ డిసిసి అద్యక్షుడు పడాల వెంకట్‌సామి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఈర్లపల్లి నర్సింలు, ముదసూదన్‌గుప్తా, మదుసూదన్‌రెడ్డి, చాకలి వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గోన్నారు.



అయ్యప్ప మహపడి పూజలో పాల్గోన్న స్వాములు

### అధికారులు అభివృద్ధిపై దృష్టి సారించాలి

**ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** అధికారులు అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సోమవారం పంచాయితీ రాజ్ అధికారులతో నియోజకవర్గంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామల్లో జరుగుతున్న అభివృద్ధిపై సమీక్షించారు. అధికారులకు తన పూర్తి సహకారం ఉంటుందని ఈ నెల 28 నుండి జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకపోయి ప్రజా సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. అనంతరం పంచాయితీ రాజ్ అధికారులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.



గ్రామల్లో జరిగే అభివృద్ధిపై పంచాయితీ రాజ్ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

# క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

### క్రిస్మస్ వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**వికారాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం వికారాబాద్ పట్టణంలోని మెధడిస్టు చర్చిలో క్రైస్తవ సోదరులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, జడ్పీ చైర్ పర్సన్ పి.సునీతారెడ్డిలు పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, నాయకులు రంగరాజ్, అంజనేయులు, దీపక్, అరుణ్‌కుమార్, సరోనిక పాల్గొన్నారు.

### క్రీస్తు బోధనలు సమస్త ప్రపంచానికి ఆచరణీయం

**కీసర, డిసెంబరు25, ప్రభాతవార్త:** క్రీస్తు బోధనలు ప్రపంచానికి సదా ఆచరణీయమని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని ప్రగతినగర్ కాలనీలో పాస్టర్ దయాకర్ ఆద్వర్యంలో క్రిస్‌మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్టియన్‌లకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ శాంతి మార్గాలను ఏసుక్రీస్తు చూపారన్నారు. నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వహిదా ఖాజామియా పాల్గొన్నారు.



దమ్మాయిగూడలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

### నందిగామలో..

**నందిగామ డిసెంబరు25, ప్రభాతవార్త :** శాంతి స్వభావుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఎంతో ఆదర్శమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలనఉ పురస్కరించుకొని ఆయన నందిగామ మండలం చేగూరు గ్రామంలోని రెడ్డి కాలనీలో ఉన్న శౌరి చర్చిలో పూజా రి లూర్దువా రెడ్డి సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ,ప్రజా సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని చర్చిల్లో పాస్టర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. కరుణా, ప్రేమ శాంతిలో సన్మార్గంలో నడవాలని తెలియజేస్తూ యేసు క్రీస్తు భోదించారని ఆ బోధనలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. అనంతరం క్రిస్మస్ కేకులు కట్ చేసి ప్రజలందరికి క్రిస్మస్ పండుగ శుబాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యుడు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు ,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమార స్వామి గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపలేన్ల శంకరయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు మంకాల శ్రీశైలం, చర్చి ఫాదర్ సైమాన్ రెడ్డి, అనిల్ రెడ్డి, మర్రెడ్డి, ఆగస్టిఇన్ రెడ్డి, శివారెడ్డి, జోజిరెడ్డి, రాజిరెడ్డి, పసుల బుచ్చయ్య, పాండు, రాజశేఖర్, యాదయ్య పాల్గొన్నారు.



క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



శివారెడ్డిపేట్ చెరువు నీటిలో మునిగిన కారు, అంతర్‌చిత్రంలో మృతుడు గుణశేఖర్ (ఫైల్ )

## చెరువులోకి దూసుకెళ్ళిన కారు

**యువకుడి మృతి..పలువురికి గాయాలు**

**వికారాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** పొగ మంచు కారణంగా రహదారి సరిగ్గా కనిపించకపోవడంతో కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, పలువురికి గాయాలైన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రం పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాదాల మోహన్, రఘు కొముర, సాగర్ కొమర, పూజిత, గుణశేఖర్ లు హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. వికారాబాద్ అనంతగిరి అందాలను వీక్షించేందుకు సోమవారం తెల్లవారు జామున హైదరాబాద్ నుంచి వికారాబాద్‌కు ఏపీ 37 ఎటి 5000 నెంబరు గల కారులో బయల్దేరారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిపేట్ చెరువు పరిసర ప్రాంతాలకు చేరుకోగానే దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వీరు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో కారు శివారెడ్డిపేట్ చెరువు నీటి లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మాదాల మోహన్, రఘు, సాగర్, పూజిత లు ప్రాణాలతో బయటపడగా, గుణశేఖర్(24) చెరువు నీటిలో మునిగిపోయి గల్లంతయ్యాడు. ఈ విషయాన్ని డయల్ 100 కు ఫోన్ చేసి బాధితులు ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీసులు రంగంలోకి దిగి గుణశేఖర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు 11 గంటల ప్రాంతంలో గుణశేఖర్ శవాన్ని పోలీసులు వెలికి తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వికారాబాద్ సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

# చేవెళ్ల ఎంపి టికెట్‌ను స్థానికులకు ఇవ్వాలి

**చేవెళ్ల ఎంపిగా పట్నం సునితామహేందర్‌రెడ్డికిస్తేనే గెలుపు సులువు**

**స్థానికేతరులకు టికెట్‌ను కేటాయిస్తే ఓటమి తప్పదన్న నాయకులు**

**చేవెళ్ళ, డిసెంబర్ 25, ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీలో చేవెళ్ల ఎంపి టికెట్‌ను స్థానికులకు మాత్రమే ఇవ్వాలని నాయకులు గుసగుసలాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. చేవెళ్ల ఎంపిగా మళ్లీ ఎంపి రంజిత్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు జీర్ణించుకోలేపోతున్నట్లు తెలిసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సమర్ధరంతమైన నాయకులెందరో ఉన్నారని, చేవెళ్ల ఎంపి స్థానంకు ఇతర జిల్లాల నాయకులు ఎందుకని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. చేవెళ్ల ఎంపిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరషత్ చైర్మన్‌గా పది సంవత్సరాలు చేసిన వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితామహేందర్‌రెడ్డి పోటి చేస్తే గెలపు సులువుగా ఉంటుందని జిల్లాలోని నాయకులు తమ అభిప్రాయాలను తమలో తాము చర్చించుకున్నట్లు తెలిసింది. గతంలో ఎంపిగా పోటి చేసేందుకు నాయకులు ఎక్కువగా లేకపోవడంతో ఇతర జిల్లాలకు చేందిన నాయకులను ఎంపిగా పోటి చేపిస్తే గెలిపించామని, ఇప్పుడు జిల్లాలోనే సమర్ధవంతమైన నాయకులు ఎందరో ఉండగా ఇతర నాయకులకు మళ్లీ చేవెళ్ల ఎంపి టికెట్‌ను ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. చేవెళ్ల ఎంపిగా గతంలో పోటి చేసి ఒటమి చవి చూసిన పట్లోళ్ల కార్తీక్‌రెడ్డికి గాని పట్నం సునితామహేందర్‌రెడ్డిలకు టికెట్‌ను అదిష్టానం ఇస్తే గెలుపు సులువౌతుందని నాయకుల్లో చర్చ మొదలైంది. జిల్లాలో అధికార పార్టీని డీ కోట్లే సత్తా పట్నం బ్రదర్స్ మాత్రమే ఉందని, చేవెళ్ల ఎంపి టికెట్‌ను స్థానిక నాయకులకు కెటాయిస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కాబట్టి ఎంపి సిటును కైవసం చేసుకోవడం జరిగిందని, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని, పైగా సిఎం రెవంత్‌రెడ్డికి సోంత జిల్లా కావడం మరో విషమన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జిగా సింఎ రెవంత్‌రెడ్డి కోనసాగుతుండగా బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపి అభ్యర్ధిగా ఇతర జిల్లా నాయకులను ప్రకటించడం పునరాలోచించాలని పలువురు నాయకులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మంచి పట్టునున్న నేతలైన పట్నం నరేందర్‌రెడ్డి, పట్నం సునితామహేందర్‌రెడ్డి, పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలకు టికెట్‌ను కెటాయిస్తేనే గెలపు ఖాయమని లేకుంటే బిఆర్ఎస్‌కు ఓటమి తప్పదని మెజార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అదిష్టానం అదేశిస్తే చేవెళ్ల ఎంపిగా పోటి చేసేందుకు పట్నం సునితారెడ్డి సిద్దంగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పట్నం సునితారెడ్డికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలున్నాయని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడ పట్నం సునితారెడ్డికి మద్దతు పలుకుతారన్న పేరుంది.



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రమాణం చేస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు


### ధనిక పేద తేడా లేకుండా అసమానతలు తొలగించడానికే కేంద్ర ప్రభుత్వం కృషి: ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ధనిక పేద భేద భావం లేకుండా అందరూ ఒకే విధంగా జీవనం సాగించాలన్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని ఎంపీపీ బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల, ప్రతాప సింగారం గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభలు నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశంలోని ప్రతి నిరుపేదలు, రైతులు అన్ని వర్గాల గురించి ఆలోచించి ఒకటవ తరగతి నుండి 9 వ తరగతి వరకు మధ్యాహ్న భోజన పథకం కేంద్ర నిధులతోనేనని అన్నారు. పాఠశాలలోని అభివృద్ధికి కేంద్రం నిధులే, గ్రామాల్లో ఉపాధి హామీ కూలి 80 రూపాయల నుండి 262 రూపాయలకు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. రైతులకు బర్లు, గొర్రెల మీద సబ్సిడీ రుణాలు ఇస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీలు బొడ్డు వినోద, కొమ్మిడి శోభారాణి, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, అబిదా బేగం, గ్రామ కార్యదర్శి కవిత, వ్యవసాయ అధికారులు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఏసుక్రీస్తు జీవితం క్షమాగుణానికి నిదర్శనం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జీవితం క్షమాగుణానికి నిదర్శనమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మంబాపూర్, పెద్దేముల్ చర్చిలలో నిర్వహించిన క్రిస్‌మస్ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభు బోధనలు శాంతి, ప్రేమ సౌభ్రాతృత్యం సహనం అనుసరణీయమని అన్నారు. క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధి కోసం ప్రజలందరు పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ మురళిక్రిష్ణగౌడ్, మండల కాంగ్రె స్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, మాజీ అధ్యక్షుడు, సోసైటి రైరెక్టర్ ఎస్. నారాయన్‌రెడ్డి ,మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యాక్షులు జితేం దర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, పట్లోల్ల బాల్‌రెడ్డి, గోనూర్ నర్సి రెడ్డి, అబీబ్ లాలా, సీపిఐ కార్యదర్శి విజ యలక్ష్మి, యాలాల్ పిఏసిఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, యువ నాయకులు రుద్రారం మహీపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, మైపూస్, సర్పంచ్ ఆర్, శ్రావన్, యంపిటిసి వై, శ్రీనివాస్, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి. రియాజ్, పాస్టర్ సంపత్‌కుమార్, మాజీ సర్పంచ్ ప్రకాశం, మాజీ యంపిటిసి రాజు, చర్చి ప్రతినిధులు చెక్క ఆనందం, కృప ఆనంతయ్య, సిరగల్ల రత్నయ్య, సిరగల్ల బాల్‌రాజ్, నాగేందర్, వాజ్‌పేయి అనంతయ్య, అనంతయ్య, పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ

**సుమారు రూ.5లక్షల విలువగల వెండి, బంగారు ఆభరణాలు చోరీ .. రంగంలోకి దిగిన సిసిఎస్, క్లూస్‌టీమ్ పోలీసులు**

**శామీర్‌పేట, డిసెంబరు 25, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో చోరీ జరిగింది. శామీర్‌పేట రాజీవ్‌రహదారికి పక్కనే ఉన్న శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో సుమారు రూ.5లక్షల విలువ చేసే అమ్మవారి విగ్రహంకు ఉన్న బంగారు, వెండి ఆభరణాలు గుర్తు తెలియని దొంగలు ఇద్దరు చొరబడి నిలువు దోపిడి చేసి, ఆ తరువాత ఒక హుండిని బయటకు తీసుకవెళ్లి పగుల గొట్టి నగదును కూడ చోరీ చేశారు. శామీర్‌పేట గౌడ సంఘం సభ్యుల, పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం అర్దరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇద్దరు అమ్మవారి ఆలయ ప్రాంగణ తాళాలు పగుల గొట్టి లోపలికి వెళ్లి గర్భగుడి గేట్, తలుపుల తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మ వారి విగ్రహం నుంచి ఆ దొంగలు బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేశారు. ఒక హుండిని బయటకు తీసుకవెళ్లి పగుల గొట్టి కొంత నగదును కూడ చోరీ చేసి దొంగలు పారిపోయారని అన్నారు. అయితే సోమవారం ఉదయం 7.30గంటల సమయంలో యధావిధిగ ఆలయ ఇన్‌చార్జిగ ఉండే డి.సత్యస్వామిగౌడ్ అమ్మవారి ఆలయంకు రాగ అమ్మవారి ఆలయ తలుపులు దగ్గర వేసి ఉండటం తాళాలు పగుల గొట్టి ఉన్నట్లు, లోపల చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే గౌడ సంఘం అధ్యక్షులు డి.సంతోష్‌గౌడ్‌కు, సంఘం సభ్యులకు ఆయన సమాచారం అందించారు. శామీర్‌పేట గౌడ సంఘం సభ్యులు అందరు చేరుకుని పరిశీలించగ ఆలయంలో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే శామీర్‌పేట పోలీసులకు శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగిందని సమాచారం అందించారు. వెంటనే శామీర్‌పేట పోలీసులు చేరుకుని పరిశీలించారు. చోరీ జరిగినట్లు గుర్తించి ఆ తరువాత సిసిఎస్ పోలీసులకు, పోలీస్ క్లూస్‌టీమ్‌కు స్థానిక పోలీసులు సమాచారం అందించగ వారు విచ్చేసి ఆలయంను సందర్శించి గుర్తు తెలియని దొంగలు దొంగతనానికి పాల్పడిన వారి తీరును, చోరీకి గురైన వాటి గురించి గౌడ సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆలయం ప్రాంగణం వెనక గేట్ తలుపుల తాళం బిడియంను విరగొట్టి దొంగలు లోపలికి చొరబడినట్లు తెలిపారు. ఆ తరువాత గర్భగుడి గేట్‌కు, తలుపులకు ఉన్న తాళాలను కూడ విరగొట్టి దొంగలు లోపలికి చొరబడినట్లు తెలిపారు. శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి విగ్రహంకు ఉన్న వెండి కిరీటం, కళ్లు అభరణాలు, బంగారు తాళి, ఇతర పలు వెండి, బంగారు ఆభరణాలు దొంగలు చోరీ చేశారని అన్నారు. సుమారు 5కిలోల వరకు వెండి ఆభరణాలు, మూడున్నర (3.5)తులాల బంగారు పుస్తె, మరి కొన్ని ఆభరణాలతో పాటు గర్భగుడి ముందు ఉండే హుండీని ఎత్తుకెళ్లి దొంగలు బయటకు తీసుకవెళ్లి దాన్ని పగుల గొట్టి కొంత నగదును కూడ చోరీ చేసి పారిపోయినట్లు తెలిపారు. అయితే దొంగతనం జరిగిన సంఘటనను సిసిటివి కెమెరాల ఆధారాలతో చోరీ సంఘటనను పోలీసులు కేసు విచారణ చేపట్టారు. ఇద్దరు గుర్తు తెలియని దొంగలు పథకం ప్రకారం ఈ చోరీకి పాల్పడినట్లు దొంగలు చాకచక్యంగ అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలు నిలువుదోపిడి చేసి హుండీ నుంచి కూడ కొంత నగదును చోరీ చేసి పారిపోయారు. ఆలయ వెనక పరిసరాల నుంచి వచ్చి ఆ తరువాత చోరీ చేసి పారిపోయినట్లు గుర్తించారు. కొంత దూరం వరకు నడుచుకుంటూ దొంగలు వెళ్లినట్లు గుర్తించారని సమాచారం. దొంగల తీరును చోరీ సంఘటనను సిసి కెమెరాల ద్వారా పోలీసులు ఆరా తీశారు. శామీర్‌పేట పోలీసులు, సిసిఎస్ పోలీసులు, క్లూస్ టీమ్ వారు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ మునీందర్, సిబ్బంది, సిసిఎస్ పోలీస్ ఇన్స్‌పెక్టర్, సిబ్బంది, క్లూస్‌టీమ్ పోలీసులు సిబ్బంది విచ్చేసి పరిశీలించటం జరిగింది. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఆలయంలో చోరీ సంఘటనను పరిశీలిస్తున్న పోలీసులు, సిసిఎస్, క్లూస్‌టీమ్ పోలీసులు



చోరీకి పాల్పడిన దొంగల ఆచూకీ కోసం క్లూస్‌టీమ్ పరిశీలిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న సినీ నటుడు, గేయ రచయిత తనికెళ్ళ భరణి

# మానవాళికి పత్రీజీ చేసిన మహోపకారం శ్వాస మీద ధ్యాస

**ప్రముఖ సినీ గేయ రచయిత, నటుడు తనికెళ్ల భరణి**

**పత్రీజీ ధ్యాన మహా యాగంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**కడ్తాల్,డిసెంబరు 25 ప్రభాతవార్త :** మానవాళికి పత్రీజీ చేసిన మహోపకారం శ్వాస మీద ధ్యాస అని ప్రముఖ సినీ గేయరచయిత, నటుడు తనికెళ్ళ భరణి అన్నారు. 30 ఏళ్ల క్రితం పత్రీజీ నాటిన విత్తనం నేడు ప్రపంచ వ్యాప్తంగా వటవృక్షంవలె విస్తరించిందని అన్నారు. ఈ మేరకు సోమవారం ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్టు ఛైర్మన్ కోరుప్రాలు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐదోరోజు కడ్తాల్ మహేశ్వర పిరమిడ్‌లో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచం నలుమూలల నుంచి పిరమిడ్‌కు చేరుకున్న ధ్యానులు ప్రతీజీ శక్తి స్థల్‌ను సందర్శించి ధ్యానంతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన తనికెళ్ళ భరణి మాట్లాడుతూ ధ్యానానికి కుల, మత భేదం లేదని ఊపిరి తీస్తున్న ప్రతీ ఒక్కరు ధ్యానం చేయొచ్చని అన్నారు. 30 ఏళ్ళుగా పత్రీజీతో తనకున్న సాన్నిహిత్యాన్ని నెమరు వేసుకున్నారు. నిస్వార్థంగా పత్రీజీ చేస్తున్న సేవ గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా నాలోన శివుడు గలడు అనే పాటను ఆయన ఆలపించి ధ్యానుల్ని రంజింపజేశారు. పత్రీజీ కూతురు, పిఎస్ఎస్ఎం గ్లోబ్ ఫౌండర్ పరిమళ పత్రీ మాట్లాడుతూ సంకల్పానికి ధ్యానం



సాంస్కృతిక కార్యక్రమాలు

తోడైత అద్భుతాలు సృష్టించబడతాయని బ్రహ్మర్షీ పత్రీజీ మనకు ఐదు రకాల ధ్యానాలు సామూహిక ధ్యానం, సంగీత ధ్యానం, ప్రకృతి ధ్యానం, పౌర్ణమి ధ్యానం, పిరమిడ్ ధ్యానాలను అందించారని అన్నారు. పత్రీజీ తాను చేసిన 33 ఏళ్ల ధ్యాన సేవను అందరి భుజాలపై వేసి వెళ్లారని అన్నారు. దేవుని రాజ్యం నీ లోపల ఉందని రెండు కళ్లు ఒక్కటి ఐతే తప్ప దేవుని రాజ్యంలోకి ప్రవేశించలేమని జీసెస్ ప్రబోధించారని అన్నారు. జీసెస్ అంటేనే ప్రేమ, కరుణ, త్యాగం అని కోడిని, మేకను రక్షించడమే క్రిస్టియానిటీ అని పత్రీజీ విడియో సందేశంలో తెలిపారు. నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు అని జిసెస్ చెప్పారని, పొరుగువారు అంటే సకల జీవకోటి అని అర్థం అని తెలిపారు. క్రిస్మస్ వేడుకలను పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఘనంగా నిర్వహించారు. విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పత్రీజీ శక్తిస్థల్ స్టాచ్యూ ఆఫ్ మెడిటేషన్ ఫర్ వన్ నెస్ నిర్మాణానికి ప్రతి పిరమిడ్ మాస్టర్ విరివిగా సహాయ సహకారాలు, విరాళాలు అందజేయాలని కోరారు. అనంతరం గణేష్ సంగీత, వేణునాద బృందాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం పత్రీజీ స్టాచ్యు, డైరీలు, క్యాలెండర్లు, పిరమిడ్ ధ్యానశక్తి అనే కన్నడ, సోల్‌జర్నీ హిందీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిణి తపత్రీ, సర్పంచ్ పోతుంటి శంకు, రాంబాబు, మాధవి, నిర్మలదేవి, శ్రీరామ్, గోపాల్, కిషన్‌రెడ్డి, పిరమిడ్ మాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



ఘనంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి భీమ్ భరత్ తదితరులు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప గుడిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు మోహన్, రవీందర్‌రెడ్డి, ఎజాస్, శరత్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, మాధవ్, శ్రీకాంత్ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక అసమానతలకు మనధర్మమే కారణం

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** భిన్న సంస్కృతి సాంద్రా యాలు కలిగిన భారతావనిలో కుల వివక్షకు సామాజిక అసమానతలకు మనుధర్మశాస్త్రమే ప్రధాన కారణమని దళిత సంఘాల నాయకులు అన్నారు. భారదేశ వెనుకబాటుతనానికి మనుధర్మమే ప్రధాన కారణమన్నారు. ఈ నేపథ్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ మనుధర్మశాస్త్రాన్ని దహనం చేయ డం జరిగిందని దళిత సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్ కేడం లింగ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు, దళిత బహుజన సంఘాలు సోమవారం దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ముక్కెర సంపత్‌కుమార్, వెన్న రాజు, ఎనగందుల శంకర్, గొర్ల అయిలేష్‌యాదవ్, కౌన్సిలర్ భూక్య పరోజన, పోతుగంటి బాలయ్య, గుగులోతు రాజునాయక్, పొన్నాల వినోద్‌కుమార్ బత్తుల రవి, పాల్గొన్నారు.

### సముద్రాల వీరభద్రస్వామి దేవాలయ నూతన కార్యవర్గం

**హుస్నాబాద్,(కోహెడ), డిసెంబరు 25, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామ వీరభద్రస్వామి దేవాలయ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భం గా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దున్నపోతుల పర్ష రాములు, ఉపాధ్యక్షుడిగా దానవేణి రాజయ్య, కార్యదర్శిగా గడ్డం రాజ శేఖర్‌రెడ్డి, కోశాధికారిగా పిల్లి మహేందర్, కార్యవర్గ సభ్యులుగా పంతంగి సత్తయ్య, శనిగరం పర్షరాములు, అలువోజు రమేష్, చేర్యాల తిరుపతి, ఎనగందుల నారాయణ, గుంటి బాలయ్య, ఎండి బాబర్‌ఖాన్, చింతకింది అభిలాష్‌లను ఎన్నుకున్నారు.



మేడ్చలలో మాజీ ప్రధాని వావజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



గుండ్లపోచంపల్లిలో మాజీప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బిజేపి నాయకులు



వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న నాయకులు

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

**మేడ్చల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని, దివంగత నేత అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను మేడ్చల్‌లోఘనంగా నిర్వయించారు. ఈ సందర్భంగా సోమవారం మేడ్చల్ పట్టణంలోని ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమ అనంతరం బీజేసీ మేడ్చల్ రూరల్ జల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడుతూ అతని జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నాడు. ఆయన చూపిన మార్గంలో యువత పయనించి దేశ సేవలో పాలు పంచుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జగన్‌గౌడ్, ప్రభా కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేంద ర్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రాజు, శ్రీని వాస్‌గౌడ్, పోచయ్య, శ్రీకాంత్, సర్వేశ్వర్‌రెడ్డి, హేమలతా రెడ్డి, లక్ష్మన్, వంశీ విజయ్, వంశీరెడ్డి, కేశవ్, సీఎం రాజు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో...**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ హంసా కృష్ణగౌడ్, బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌మో హన్‌రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, నాయకులు అర్జున్ బాబు, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**అటల్ బిహారి వాజ్‌పేయి సేవలు మరవలేనివి**

**కీసర,డిసెంబరు25,ప్రభాతవార్తః** భారతరత్న మాజీ భారత ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కీసర ప్రధాన చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అటల్ బిహారి వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహరి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్,జిల్లా కో కన్వీ నర్ బోడ శ్రీనివాస్ రావు,కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి క్రిష్ణ,మండల ప్రధాన కార్యదర్శి వంగేటి బాపిరెడ్డి,మండల కార్యాదర్శి మెట్టు మహేందర్,చీర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లేష్,8వ వార్డు అధ్యక్షులు బర్లపాటి ఆంజనేయులు,బూత్ అధ్యక్షులు సాయిగౌడ్, మండల నాయకులు నలలన మవెంకట్‌రెడ్డి,గోసుల శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

**యాచారంలో..**

**యాచారం డిసెంబరు25,ప్రభాతవార్త :** అటల్ బిహారి వాజిపేయి జయంతి సందర్భంగా యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష హైజరై అటల్ బిహరి వాజిపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల్పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిగర్వి నిరడాంబరుడు దేశ ఉన్నతి గురించి అనేక నిర్ణయాలు తీసుకున్న మనం అం దరం వాజీపేయియి ఆశయాలనఉ సాదించేందుకు కృషి చేయాలని అన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి శ్రీధర్ గౌడ్,బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిది దొంతగోని నరేందర్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు విరబొమ్ముల శ్రీనివాస్ గుప్తా,సంతోష్ గుప్తా,బొడ్డు భాష,ప్రధాన కార్య దర్శి నడుకుడి కృష్ణ, ఉపాధ్యక్షుడు పత్తి రాజు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సపవత్ గణేష్ నాయక్,కిసాన్ మోర్చా నాయకులు పాండు రెడ్డి,జపాలా శ్రీనివాస్, శెట్టిపల్లి శివ,కర్నాటి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

**కుల్కచర్లలో..**

**కుల్కచర్ల; నవంబర్20; ప్రభాతవార్త;** దేశానికి సుపరిపాలన అందించిన మేదావి భారతరత్న అటల్ బిహరి వాజ్‌పేయి అని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్‌రావు జిల్లా ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్యగౌడ్ అన్నారు.సోమవారం మండల పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజేపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్‌పల్లి అంజిలయ్య,జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేందర్‌గౌడ్,మండల ప్రదాన కార్యదర్శులు సిహెచ్ హనుమంతు,పాశం నరసింహరెడ్డి, సీనియర్ నాయకులు రాంపూరు రామకృష్ణ,వార్డు సభ్యుడు కాటన్‌పల్లి మహిపాల్, మండల ఉపాధ్యక్షుడు భైరం యాదయ్య,పెరుమాళ్ల వెంకటేష్,యువమోర్చా మండల ఉపాధ్యక్షుడు చలివేంద్రం మహేష్,మండల ట్రెజరర్ కొండ అంజి.మిద్దె హనుమంతు, బూత్ అద్యక్షుడు మొగులయ్య,పర్స పురం వెంకట్‌రాములు, మాలె చెన్నయ్యగౌడ్,చెక్కల లక్ష్మయ్య,కటికె నవీన్,చెల్లాపూర్ చెరువు సంఘం ఛైర్మన్ అంజిలయ్య, మంగళి భాను,తిరుపతయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



వాజ్‌పాయ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్‌రావు,నాయకులు

**ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు**

**మొయినాబాద్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్‌బిహారీ వాజ్‌పేయి జన్మదినం సందర్భంగా బిజెపి మొయినాబాద్ మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని భాస్కర హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వాజ్‌పేయి ఫోటోకు పూలమాల వేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజల ప్రకాష్, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి కెఎస్ రత్నం మాట్లాడుతూ వాజ్‌పేయి సేవలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సన్వెల్లి ప్రభాకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు గున్నాల గోపాల్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్ గౌడ్, అత్తపురం శ్రీనివాస్, నరేందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు రాజు సాగర్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, బిజేవైఎం అధ్యక్షుడు శ్రీకాంత్, సీనియర్ నాయకులు సజ్జన్నపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి మొయినాబాద్ మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్



కేకుకట్ చేసిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిను సన్మానిస్తున్న దృశ్యం



కోట్‌పల్లి మండల కేంద్రంలో క్రిస్‌మస్ సందర్భంగా చర్చిలో పాల్గోని మాట్లాడుతున్న తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



గోపులారం గ్రామంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్ తదితరులు

**కొత్తూర్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలికతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తూర్ మున్సిపల్ పరిధిలోని ఫాతిమాపూర్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని, యేసుక్రీస్తు పుట్టినరోజును క్రైస్తవులు పండుగను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఏసుక్రీస్తు ఇచ్చిన శాంతి,ప్రేమ సందేశంతో ప్రతి ఒక్కరు ప్రేమ స్వభావంతో కలిసిమెలిసి ఉంటారని ఏసుక్రీస్తు ఇచ్చిన సందేశంతో వారి అడుగుజాడల్లో నడుస్తారని తెలిపారు. క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైందన్నారు. యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణాసరమూర్తిగా, దయామూర్తిగా భావించి నిత్యం ప్రార్థనలు చేస్తునారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఉమ్మడి మండలాల ఎంపీపీ శివశంకర్‌గౌడ్, జంగా నరసింహ, పాస్టర్ సైమారెడ్డి, వి.జైపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, థామస్‌రెడ్డి, చిన్నపరెడ్డి, జాగారెడ్డి, లక్ష్మయ్య, నర్సింగ్, శేఖర్, బాలశివరెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శేఖర్,నర్సింగ్, రాజారెడ్డి, చార్లెస్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, థామస్‌రెడ్డి, హైస్కూల్ సిస్టర్ కమ్యూనిటీ గ్రామ మహిళలు ఇతర కుటుంబ సభ్యులు ప్రార్థనాల్లో పాల్గొన్నారు.

**కోట్‌పల్లిలో..**

**కోట్‌పల్లి,డిసెంబరు 25, ప్రభాతవార్త;** క్రీస్తు జన్మించిన ఈ శుభదినం, మీ అందరికి శాంతి సౌభాగ్యాలను కలుగజేయాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో క్రిస్‌మస్ పండుగ సందర్భంగా చర్చిలో పాల్గోన్నారు, ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. యేసు క్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవ సోదర సోదరీమణులు పండుగ అనందోత్సాహలతో జరుపుకుంటారన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, కురుణ, క్షమగుణం, నేర్పే క్రీస్తు భోధనలు సర్వమానవాళికి ఆచరాణీయమన్నారు. ప్రజలందరు సుఖశాంతులతో కలుగాలని అయన ప్రార్థించారు. అనంతరం చర్చిలో కేకుకట్ చేశారు. ఈకార్యక్రమంలో పెద్దెముల్ జట్పీటీసీ ధారసింగ్,మాజీ జట్పీటీసీ అంజయ్య, కోట్‌పల్లి సర్పంచు నక్కల విజయలక్ష్మి, పాస్టర్ దేవదాస్, నాయకులు నక్కల బందయ్య, దినేష్, తదితరులు పాల్గోన్నారు,



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి

**మొయినాబాద్‌లో..**

**మొయినాబాద్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** భూమిపై మానవుడు చేసే అరాచకాలు, పాపాలు ఎక్కువైనప్పుడు మనిషి దైవాన్ని మరిచి జీవుడే ఆ దేవుడని భ్రమలో ఉండి శాంతి లేక జీవిస్తున్న సమయంలో 2000 సంవత్సరాల కిందట సర్వమానవాళికి రక్షణ కల్పించేందుకు ఏసు క్రీస్తు భూమిపై జన్మించాడని మొయినాబాద్ మెథడిస్ట్ చర్చ్ డిఎస్ విజయరావు అన్నారు. సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్దలతో మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిలో క్రీస్తు జన్మకు సంబంధించిన నాటికలు, నృత్యాలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరావు మాట్లాడుతూ మానవుడు తాను చేసిన పాపాలను పరిహారం చేసుకునేందుకు అనేక మార్గాలను వెదుకుతున్న సమయంలో సర్వమానవాళిని వారి పాపముల నుంచి రక్షించి పరలోక రాజ్యానికి మార్గాన్ని వేసేందుకే ఏసు క్రీస్తు జన్మించాడని అన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న గ్రామసర్పంచ్, గ్రామపెద్దలు**

**కడ్తాల్,డిసెంబరు 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం క్రిస్మస్ పండగ సందర్భంగా అడోనై కృపా ప్రార్థన మందిరం, యెహోవా మస్సి మినిస్ట్రీస్ ప్రార్థనా మందిరాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఆలపించిన గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అంతకు ముందు చర్చిలో క్రిస్మస్ సందేశం ప్రజలకు అందించారు. కార్యక్రమంలో పాస్ట ర్లు దేవిడ్‌రాజు, సోఫియాబేగం, యోబు దినకర్, మణికుమార్, రవిందర్, మహెందర్, మంగళపల్లి నరసింహ, 14వ వార్డు మెంబర్ రామచంద్రయ్య, రాజు, శ్రీను, నవీన్‌మూర్తి, వెంకటేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**ఏసు క్రీస్తు మార్గం సర్వమానవాళికి ముక్తి మార్గం**

**శంకర్‌పల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** సాటి వారి పట్ల ప్రేమతో వ్యవహరించాలి, సన్మార్గంలో పయనించాలనే ఏసు క్రీస్తు సూక్తులను ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఉందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా సోమవారం శంకర్‌పల్లి మండలం గోపులారం గ్రామంలోని చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం పాస్టర్స్ బ్రదర్ సామెల్, బ్రదర్ డేవిడ్ రాజు, బ్రదర్ స్టీఫెన్‌లు భీమ్ భరత్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపులారం ఉప సర్పంచ్ కుంటి భీమేశ్ యాదవ్, వార్డు సభ్యులు సురేందర్, సంఘస్తులు క్రిష్ణయ్య, దయానందు, శ్రీనివాస్, సంజీవ, లక్ష్మయ్య, జయంత్, రవి, కుమార్, జైపాల్, రమేష్, శ్రీకాంత్, శంకరయ్య, మహేష్, భాస్కర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిల్లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు



పార్థనలు చేస్తున్న ఫాదర్